క్లుప్తంగా

దుర్గామాతకు పూజలు



విశ్వనాథ కాలక్షేప మండపంలో దుర్గాదేవికి పూజలు చేస్తున్న అర్చకులు

మంచిర్యాలఅర్బన్/దండేపల్లి/మందమర్రిరూరల్/తాండూర్/లక్సెట్టిపేట/కాసిపేట/జన్నారం: జిల్లాలో దేవి శరన్నవరాత్రులు కొనసాగుతున్నాయి. జిల్లాలో దుర్గామాత మండపాల వద్ద భక్తులు పూజలు నిర్వహిస్తున్నారు. శనివారం పలుచోట్ల కుంకుమపూజలు, దీపోత్సవం, చండీయాగాలు నిర్వహించారు. జన్నారం మండలం ఇందన్‌పల్లిలో నిర్మల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు రితీశ్‌రాథోడ్ అమ్మవారికి పూజలు చేశారు. మంచిర్యాల విశ్వనాథ కాలక్షేప మండపంలో సర్వజనీ దుర్గాదేవీ (పూజ) కమిటీ ఆధ్వర్యంలో బెంగాలీల దుర్గాదేవి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు దుర్గాదేవి పంచమి(బోదన్) పూజ చేశారు. సూర్యనగర్‌లో దుర్గామాత అమ్మవారిని మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు దర్శించుకున్నారు. బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు విజిత్‌రావు, తహసీల్దార్ సతీశ్‌కుమార్ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

తాండూర్: మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో 36 మంది లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకులు శనివారం కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. తహసీల్దార్ జ్యోత్స్న, డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు సూరం రవీందర్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సల్వాజి మహేందర్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గట్టు మురళీధర్‌రావు, మాజీ ఎంపీపీ సిరంగి శంకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎండీ ఈసా, మాజీ జెడ్పీటీసీ సాలిగామ బానయ్య, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు యజాజుద్దీన్, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

నెన్నెల: ఎంపీడీవో కార్యాలయంలో 22 మంది లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకులు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. తహసీల్దార్ శ్రీనివాస్, నాయకులు మల్లేశ్, హరీశ్‌గౌడ్, మల్లాగౌడ్, శ్రీనివాస్, బానేష్ పాల్గొన్నారు.

క్షయపై అవగాహన

రామకృష్ణాపూర్: క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు తిలక్‌నగర్‌లో శనివారం క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా క్షయ వ్యాధికి సంబంధించి ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ రాజు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, రఘునాథ్‌రెడ్డి, సుధాకర్, పుల్లూరి కళ్యాణ్, డాక్టర్ జాహ్నవి పాల్గొన్నారు.

వార్డు ప్రజలకు రుణపడి ఉంటా

మంచిర్యాలటౌన్: మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జాఫర్‌నగర్ ప్రజలు తనను గత 30 ఏళ్లుగా ఆదరించి గెలిపిస్తున్నారని, వారికి జీవితాంతం రుణపడి ఉంటానని మున్సిపల్ మాజీ చైర్మన్ డాక్టర్ రావుల ఉప్పలయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని జాఫర్‌నగర్‌లో శనివారం 450 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు.

అసిస్టెంట్ లేబర్ కమిషనర్‌గా వివేక్‌నాథ్



వివేక్‌నాథ్

మంచిర్యాలటౌన్: పట్టణంలోని హైటెక్‌సిటీ కాలనీకి చెందిన బుక్క నిర్మలాదేవి, వైద్య రవీంద్రనాథ్ దంపతులు చిన్న కుమారుడు వైద్య సాయి వివేక్‌నాథ్‌కు గ్రూప్–1లో అసిస్టెంట్ లేబర్ కమిషనర్‌గా ఉద్యోగం లభించింది. బెంగుళూరులో పోస్టల్ అసిస్టెంట్ జాబ్ చేస్తూనే గ్రూప్స్‌కు ప్రిపేర వుతూ గ్రూప్–1 ఫలితాల్లో ఉద్యోగం సాధించాడు. హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందుకున్నారు. తండ్రి మృతి చెందగా, తల్లి భీమిని మండలం వీగాం జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు.

హెల్త్‌కార్డుల పంపిణీ

మంచిర్యాలటౌన్: మంచిర్యాల నగరపాలక సంస్థలో మురుగునీరు, సెప్టిక్ ట్యాంక్ పనులు చేపడుతున్న 23 మంది కార్మికులకు కమిషనర్ సంపత్ కుమార్ శనివారం ఆయుష్మాన్ భారత్ హెల్త్‌కార్డులు పంపిణీ చేశారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో అక్టోబర్ 2వ తేదీ వరకు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని పురస్కరించుకుని నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైస్డ్ శానిటేషన్ ఎకో సిస్టం పథకం కింద రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యం, 60 ఏళ్లు నిండినవారికి పెన్షన్ సౌకర్యం ఉంటుందన్నారు. అసిస్టెంట్ కమిషనర్ రాజ మనోహర్, మేనేజర్ కరుణాకర్ పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్ల ఏర్పాటుతో హర్షం

నెన్నెల: మండలంలోని గ్రామాల్లో బతుకమ్మ, దసరా పండుగ కోసం హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని గొల్లపల్లి మాజీ ఎంపీటీసీ హరీశ్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గట్టు మల్లేశ్‌లు ఎమ్మెల్యే వినోద్‌ను కోరారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు గ్రామాల్లో రూ.15 లక్షల నిధులతో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయగా కాంగ్రెస్ నాయకులు శనివారం ప్రారంభించారు.

ప్రజల చెంతకు పాలన



గుడిపేటలో డివిజన్ కార్యాలయం

- పారదర్శకతకు 'డివిజన్ కార్యాలయాలు'
- చాలాచోట్ల లేక విధుల నిర్వహణలో ఇబ్బంది
- వీటి ఏర్పాటుతో సమస్యల పరిష్కారం

మంచిర్యాలరూరల్(హాజీపూర్): ప్రజలకు మరింత మెరుగ్గా సేవలందిస్తూ పారదర్శకత పాలనకు 'డివిజన్ కార్యాలయాల'ఏర్పాటు ఎంతో దోహదపడుతోంది. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మొత్తం 60 డివిజన్లు ఉన్నాయి. కార్పొరేషన్ ఏర్పాటు జరిగిన తర్వాత పలువురు జూనియర్ అసిస్టెంట్, వీఆర్వోలతోపాటు వార్డు అధికారుల(డివిజన్)తో భర్తీ జరిగింది. కార్పొరేషన్ ఏర్పాటు నుంచి డివిజన్ అధికారులు తమ విధుల్లో నిమగ్నమై ఉన్నారు. ఇక్కడే అసలు సమస్య.. కొన్ని వార్డు పరిధిలో డివిజన్ కార్యాలయాలు ఉన్నా చాలాచోట్ల కార్యాలయాలు లేక విధుల నిర్వహణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కార్పొరేషన్‌లో విలీనమైన ఐదు పంచాయతీ కార్యాలయాలు డివిజన్ల కార్యాలయాలుగా మారాయి. నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని తాళ్లపల్లిలోని కార్యాలయం టీసీపీలో ముంపునకు గురికాగా తీగల్‌పహాడ్‌లో కార్యాలయం పీహెచ్‌సీ సబ్ సెంటర్‌కు కేటాయించగా సింగాపూర్, నస్పూర్‌లలో కార్యాలయాలకు ఉన్నాయి. 60 డివిజన్లలో కలిసి 7 కార్యాలయాలు ఉండగా 53 డివిజన్ కార్యాలయాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. ఇకనైనా ఉన్నతాధికారులు భవిష్యత్ కార్యచరణ చేపడితేనే డివిజన్లలో అందుబాటులో ఉన్న మున్సిపల్ స్థలాలు స్వాధీనం చేసుకుని కార్యాలయాలు నిర్మాణం చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

సమస్యల పరిష్కారం..సుపరిపాలన

జిల్లాలో ఒక మున్సిపల్ కార్పొరేషన్‌లో గ్రూప్–4 అధికారులు, వీఆర్వోలు వార్డు అధికారులుగా విధులు నిర్వర్తిస్తున్నారు. 60 డివిజన్లలో 58 మంది డివిజన్ అధికారులుగా పని చేస్తుండగా 2 ఖాళీలు ఉన్నాయి. ఇక డివిజన్ల పరిధిలోని ప్రజలకు వార్డు అధికారుల జాడ తెలియకపోవడంతో కార్పొరేషన్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణ చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. డివిజన్ కార్యాలయాల ఏర్పాటు జరిగితే ఇక్కడి స్థాయిలోనే సమస్యల పరిష్కారానికి మార్గం సులువవుతుంది. అంతేకాదు సుపరిపాలనకు మార్గం బాటలు వేసినట్లవుతుంది.

వీటిపై ప్రధాన దృష్టి

మెరుగైన పారిశుద్ధ్యం, ఇంటింటా చెత్త సేకరణ, మార్కెట్ ప్రాంతాల్లో పరిశుభ్రత, పింఛన్ల పంపిణీ, ఆస్తిపన్నుల వసూళ్లు, అక్రమ నిర్మాణాల గుర్తింపు, జనన, మరణ ధ్రువపత్రాల జారీ, ప్రభుత్వ పథకాల అమలు తదితర వాటిపై డివిజన్ అధికారులు పర్యవేక్షణ ఉంటుంది. డివిజన్ అధికారులతోపాటు జూనియర్ సహాయకులు, పారిశుద్ధ్య సిబ్బంది, తాగునీటి సరఫరా, విద్యుత్ నిర్వహణ సిబ్బంది, బిల్ కలెక్టర్లు, జావాన్లు ఇలా అందరూ కార్యాలయాల్లో అందుబాటులో ఉంటారు. దీంతో ప్రజలకు సేవలు మరింత చేరువ అవుతాయి.

త్వరలో కార్యచరణ



డివిజన్ కార్యాలయాల ఏర్పాటుపై త్వరలో కార్యచరణ తయారు చేసి ఉన్నతాధికారులకు నివేదిస్తాం. కార్యాలయాల ఏర్పాటుతో స్థానికులకు ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉండటంతో పాటు సేవలు పారదర్శకంగా అందుతాయి. పారిశుద్ధ్య పనులు, పన్నుల చెల్లింపులు తదితర సేవలు చేరువలో ఉంటాయి.

– సంపత్‌కుమార్, కమిషనర్, మంచిర్యాల కార్పొరేషన్

కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళి



నివాళులర్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ రాజు



పూలమాలలు వేస్తున్న కమిషనర్ విజయ్‌కుమార్



తాండూర్: పూలమాలలు వేస్తున్న నాయకులు

- ఘనంగా జయంతి వేడుకలు

మంచిర్యాలటౌన్/రామకృష్ణాపూర్/పాతమంచిర్యాల/దండేపల్లి/తాండూర్/లక్సెట్టిపేట: స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ తొలితరం ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని జిల్లాలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొండా సేవలను పలువురు గుర్తుచేసుకున్నారు.

- జిల్లా కేంద్రంలో కొమురంభీం సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన జయంతి వేడుకల్లో ఫిట్‌నెస్ సెంటర్ అధ్యక్షుడు అచ్చి బాబు, గౌరవ అధ్యక్షుడు సత్తన్న, సెక్రటరీ శంకర్ గౌడ్, శేఖర్, రాజేశ్వర్ రెడ్డి, రవి, రాజన్న, శంకర్, రమేశ్, శ్రీనివాస్‌తోపాటు సందెల వెంకటేశ్ పాల్గొన్నారు.
- క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రాజు.. కొండా లక్ష్మణ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రెవెన్యూ ఆఫీసర్ సతీశ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో సంఘం మున్సిపాలిటీ అధ్యక్షుడు వనం సత్యం, తిరుపతి పాల్గొన్నారు.
- జిల్లా కేంద్రంలోని 28వ వార్డు లక్ష్మీనగర్‌లో శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆయన జయంతిని నిర్వహించారు. తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక అధ్యక్షుడు వెంకటయ్య, విశ్రాంత సంఘం నాయకులు రాజిరెడ్డి, బాపు, బిల్ల రాజయ్య, పోచయ్య, ప్రేమ్‌రావు పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్‌లో మహిళా పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు.
- జిల్లా కేంద్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన జయంతి వేడుకల్లో నాయకులు మహేశ్ వర్మ, పాకాల దినకర్, దాస్యపు దీపక్, పడాల శివ తేజ పాల్గొన్నారు.
- దండేపల్లిలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సంఘం భవన్ వద్ద లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. సంఘం అధ్యక్షుడు శంకర్ పాల్గొన్నారు.
- తాండూర్‌లో జరిగిన వేడుకల్లో మాజీ సర్పంచ్ మామిడాల రాజేశం, నాయకులు మద్దికుంట రాంచందర్, సాయి, శ్రీనివాస్, కామని శ్రీనివాస్, సుధాకర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.
- లక్సెట్టిపేట మున్సిపల్, తహసీల్దార్ కార్యాలయాల్లో జరిగిన వేడుకల్లో మున్సిపల్ కమిషనర్ విజయ్‌కుమార్, తహసీల్దార్ దిలీప్‌కుమార్, పాల్గొన్నారు.

గ్రూపు–1 ర్యాంకర్‌కు డీసీపీగా పోస్టింగ్

జన్నారం: మండలంలోని పొనకల్‌కు చెందిన నగూరి అనిల్‌కుమార్ ఓ వైపు ఉద్యోగం చేస్తూనే మరో వైపు గ్రూప్స్‌కు ప్రిపేరయ్యాడు. గ్రూప్–2, 3, 4లో అర్హత సాధించాడు. గత ఏప్రిల్‌లో విడుదలైన ఫలితాల్లో గ్రూప్–1లోనూ అర్హత సాధించి డీసీపీగా ఎంపికయ్యాడు. వివరాలు.. మండలంలోని పొనకల్‌కు చెందిన నగూరి భాగ్యలక్ష్మి–హరిదాస్ దంపతులకు ముగ్గురు కుమారులు కాగా అనిల్‌కుమార్ చిన్నవాడు. పదో తరగతి వరకు జన్నారంలో, ఇంటర్ కరీంనగర్‌లో, బీటెక్ హైదరాబాద్‌లో పూర్తి చేశాడు. అనంతరం క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో భాగంగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగంలో చేరాడు. ఓ వైపు ఉద్యోగం చేస్తూనే గ్రూప్స్‌కు ప్రిపేరయ్యాడు. గ్రూప్–4, 3, 2లో అర్హత సాధించాడు. గ్రూప్–4 లో అర్హత సాధించిన అనిల్‌కుమార్ ఓయూలో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగంలో చేరాడు. ఉద్యోగం చేస్తూనే గ్రూప్–1కు ప్రిపేరయ్యాడు. ఏప్రిల్‌లో విడుదలైన ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 161వ ర్యాంక్, మల్టీజోన్ స్థాయిలో 82వ ర్యాంక్ సాధించాడు. కోర్టు తీర్పు అనంతరం డీసీపీగా ఉద్యోగం సాధించాడు. శనివారం హైదరాబాద్‌లోని శిల్ప కళావేదికలో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియామకపత్రం అందుకోనున్నట్లు అనిల్‌కుమార్ తెలిపాడు. అనిల్‌కుమార్ చిన్నతనంలోనే తండ్రి హరిదాస్ చనిపోగా తల్లి భాగ్యలక్ష్మి ముగ్గురు కుమారులను కష్టపడి చదివించింది. పెద్దకుమారుడు అరుణ్‌కుమార్ కంటి డక్టర్‌గా, అజయ్‌కుమార్ విద్యుత్ శాఖలో అసిస్టెంట్ ఏఈగా ఉద్యోగం చేస్తుండగా, అనిల్‌కుమార్ డీసీపీగా ఉద్యోగం సాధించాడు. ముగ్గురు కుమారులను ప్రయోజకులను చేసిన ఆ తల్లి ఆనందానికి అవధులు లేవు.



శిల్ప కళావేదిక వద్ద తల్లితో అనిల్‌కుమార్

ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాల రిజర్వేషన్లు

త్వరలో జరిగే స్థానికసంస్థల ఎన్నికల కోసం ఎట్టకేలకు రిజర్వేషన్లు ఖరారయ్యాయి. జిల్లాలో శనివారం ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాల రిజర్వేషన్లను కేటాయించారు.

సర్పంచ్ స్థానాల్లో ఇలా..
(హాజీపూర్ మండలంలో)

పంచాయతీలు	రిజర్వేషన్లు
చిన్నగోపాల్‌పూర్, గఢ్‌పూర్	ఎస్టీ జనరల్
నాగారం, ర్యాలీ	ఎస్టీ మహిళ
బుద్దిపల్లి	ఎస్సీ మహిళ
పడ్తనపల్లి, పద్దెంపేట	ఎస్సీ జనరల్
కర్ణమామిడి	బీసీ మహిళ
దొనబండ,టీకానపల్లి	బీసీ జనరల్
హాజీపూర్	జనరల్
రాపల్లి	జనరల్ మహిళ
నెన్నెల మండలంలో..	
నెన్నెల	జనరల్
మహిళ	
నందులపల్లి,గొల్లపల్లి	ఎస్సీ మహిళ
ఘన్‌పూర్	జనరల్
జోగపూర్, కొత్తూర్,	
గుండ్లసోమారం,మెట్‌పల్లి	బీసీ మహిళ
మైలారం, నార్వాయిపేట,	
జెండవెంకటాపూర్, గంగారం	బీసీ జనరల్
చిత్తపూర్, కుశ్నపల్లి,చిన్నవెంకటాపూర్	ఎస్సీ జనరల్
అవుడం	ఎస్సీ మహిళ
మన్నెగూడెం	ఎస్టీ జనరల్
జంగల్‌పేట, కోనంపేట	ఎస్టీ మహిళ

ఎంపీటీసీ స్థానాల రిజర్వేషన్లు ఇలా...
(హాజీపూర్ మండలంలో)

గ్రామాలు	రిజర్వేషన్లు
పెద్దంపేట	ఎస్టీ జనరల్
రాపల్లి	ఎస్సీ జనరల్
దొనబండ	ఎస్సీ మహిళ
కర్ణమామిడి, గఢ్‌పూర్	బీసీ జనరల్
హాజీపూర్	బీసీ మహిళ
నెన్నెల మండలంలో..	
నెన్నెల	బీసీ మహిళ
గొల్లపల్లి,చిత్తపూర్	బీసీ జనరల్
మైలారం	ఎస్టీ జనరల్
అవుడం	ఎస్సీ జనరల్
గుండ్లసోమారం	జనరల్ మహిళ
జంగల్‌పేట్	ఎస్సీ మహిళ
తాండూర్ మండలంలో..	
అచ్చలాపూర్	జనరల్–అన్ రిజర్వుడ్
కాసిపేట	జనరల్ మహిళ
బోయపల్లి	ఎస్టీ మహిళ
కొత్తపల్లి, తాండూర్–2	ఎస్సీ మహిళ
తాండూర్–1, కిష్టంపేట	బీసీ జనరల్
మాదారం, రేచిని	బీసీ మహిళ

– మంచిర్యాలరూరల్(హాజీపూర్)/నెన్నెల/తాండూర్:

త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

చెన్నూర్‌రూరల్: దసరా పండుగ పురస్కరించుకుని మండలంలోని కత్తెరసాల, దుగ్నెపల్లి, సుందరసాల, ఆస్నాద, వెంకంపేట గ్రామాల్లో త్రైత సిద్ధాంతం, ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞానవేదిక ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీతపై శనివారం ప్రచారం నిర్వహించారు. భగవద్గీత పుస్తకాలను కావాల్సిన వారికి అందజేశారు.

కన్నెపల్లి తహసీల్దార్‌గా రాంచందర్‌రావు

భీమిని: కన్నెపల్లి తహసీల్దార్‌గా రాంచందర్‌రావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. మంచిర్యాల కలెక్టరేట్‌లో సీఆండ్‌ఈ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న రాంచందర్‌రావు బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ పనిచేసిన శ్రవణ్‌కుమార్‌ను కలెక్టరేట్ సీఆండ్‌ఈ సూపరింటెండెంట్‌గా బదిలీ అయ్యారు.

ఘనంగా భగత్‌సింగ్ జయంతి



శ్రద్ధాంజలి ఘటిస్తున్న నాయకులు

బెల్లంపల్లి: స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ భగత్‌సింగ్ 148వ జయంతిని బెల్లంపల్లిలో శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ముందు ఉన్న మహనీయుల వద్ద పూలే పెరియార్ అంబేద్కర్ ఆలోచన వేదిక ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. స్వాతంత్రోద్యమ పోరాటంలో భగత్‌సింగ్ నిర్వహించిన పాత్రను వక్తలు గుర్తుచేసుకున్నారు. నిర్వాహకులు శ్రీహరి, రంగ ప్రశాంత్, కృష్ణ, చంద్రమొగిలి, రవి, జంగం డాక్టర్, సుందరేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నూర్‌లో 'సద్దుల' సంబురం



లక్ష్మీదేవర ఆలయం వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు



మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ చంద్రయ్య

చెన్నూర్: చెన్నూర్ పట్టణంలో సద్దుల బతుకమ్మ వేడుకలను శనివారం ఘనంగా జరుపుకొన్నారు. స్థానిక శివాలయం, పద్మశాలీ భవనం, పాత బస్టాండ్, కొత్తగూడెం, కొండపోచమ్మ, బట్టిగూడెం లక్ష్మీదేవర ఆలయాల వద్దకు తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళలంతా చేరుకున్నారు. బతుకమ్మ ఆడిపాడి సందడి చేశారు. చెన్నూర్‌లో బ్రాహ్మణ, పద్మశాలీ, ముదిరాజ్ కులాల వారు ఏడురోజుల్లోనే సద్దుల బతుకమ్మ పండుగ జరుపుకోవడం అనవాయితీగా వస్తోంది. ఇతర కులాలవారు మంగళవారం సద్దుల బతుకమ్మ వేడుకలు జరుపుకోనుండడం గమనార్హం.

మంచిర్యాలఅగ్రికల్చర్: సమీకృత కలెక్టరేట్ ఆవరణలో శనివారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. కలెక్టర్ కుమార్ దీపక్, తన సతీమణి స్వస్తిక, అదనపు కలెక్టర్ చంద్రయ్య, శాఖల అధికారులు, మహిళా ఉద్యోగులు, స్వయం సహాయ సంఘాల మహిళలతో కలిసి పాల్గొని బతుకమ్మ ఆడారు.

మంచిర్యాలటౌన్/మందమర్రిరూరల్/చెన్నూర్: మంచిర్యాల ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, మందమర్రి పాత బస్టాండ్ సమీపంలోని పీహెచ్‌సీ, చెన్నూర్ మున్సిపాలిటీ కార్యాలయాల్లో శనివారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నర్సింగ్ విద్యార్థినులు, వైద్యాధికారులు, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, మెప్మా సభ్యులు బతుకమ్మ ఆడిపాడారు.

మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

- బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్

బెల్లంపల్లి: మహిళల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తోందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో 8వ జాతీయ పోషణమాస కార్యక్రమంలో భాగంగా శనివారం వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుటుంబ బాధ్యతలు మోస్తున్న మహిళలు ఆరోగ్యం పట్ల తగిన శ్రద్ధ చూపాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో స్వశక్తి నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. అంతకుముందు పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుంచి హాజరైన మహిళలకు వైద్యసిబ్బంది వైద్యపరీక్షలు నిర్వహించారు. టీబీ నిర్ధారణ జరిగిన పేషంట్లకు ఎమ్మెల్యే.. న్యూట్రిషన్ కిట్లు అందజేశారు. అనంతరం ఆసుపత్రి ప్రాంగణంలో మహిళలు బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో అనిత, డీసీహెచ్‌ఎస్ డాక్టర్ కోటేశ్వర్, డిప్యూటీ డీఎంహెచ్‌వో సుధాకర్‌నాయక్, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవికుమార్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వినోద్

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

బెల్లంపల్లి: అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. మున్సిపాలిటీలోని 24, 25 వార్డుల లబ్ధిదారులకు శనివారం ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేశారు. అనంతరం ఏఎంసీ ఏరియాలోని క్యాంపు కార్యాలయంలో 77మంది లబ్ధిదారులకు రూ.77,08,932 విలువ గల కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేశ్, తహసీల్దార్ ఎల్.కృష్ణ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

'రావణాసుర వధ'ను నిలిపివేయాలి

బెల్లంపల్లి: దసరా పండుగ పురస్కరించుకుని బెల్లంపల్లిలో నిర్వహించే రావణాసుర వధ కార్యక్రమాన్ని నిలిపివేయాలని దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు కోరారు. శనివారం ఏఎంసీ ఏరియా క్యాంపు కార్యాలయంలో నాయకులు ఎమ్మెల్యే వినోద్‌కు వినతిపత్రం అందజేశారు. రావణాసుర వధ జరగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. రాజేష్, చిలుక రాజనర్సు, జి.రాజం, మల్లయ్య, రాజలింగు, దుర్గయ్య, మల్లేశ్, సుభాష్ పాల్గొన్నారు.

బొగ్గుబాయి వార్తలు

వందశాతం ఉత్పత్తి సాధించాలి

నస్పూర్: దుర్గామాత ఆశీస్సులతో శ్రీరాంపూర్ ఏరియాలో అన్ని గనులు నిర్దేశిత లక్ష్యాలను వందశాతం సాధించాలని శ్రీరాంపూర్ ఏరియా జీఎం శ్రీనివాస్ అన్నారు. ఆర్కే 6గని వద్ద శనివారం నిర్వహించిన శ్రీ దుర్గ మల్లికార్జునస్వామి కల్యాణ మహోత్సవంలో జీఎం శ్రీనివాస్ ఉమారాణి దంపతులు పాల్గొన్నారు. ఆర్కే 7 గని వద్ద దుర్గామాతను దర్శించుకున్నారు. అనంతరం శ్రీరాంపూర్ ఓపెన్‌కాస్ట్‌లో అమ్మవారికి బోనాలు సమర్పించారు. గుర్తింపు సంఘం బ్రాంచి సెక్రటరీ బాజీసైదా, డిప్యూటీ జనరల్ సెక్రెటరీలు ముస్కె సమ్మయ్య, వీరభద్రయ్య పాల్గొన్నారు.

దసరా సెలవును మార్చాలి

నస్పూర్: అక్టోబర్ 2న గాంధీ జయంతి, దసరా రెండు ఒకేరోజు ఉండడంతో దసరా సెలవును అక్టోబర్ 3కు మార్చాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) నాయకులు డిమాండ్ చేశారు. శనివారం శ్రీరాంపూర్‌లోని సీఐటీయూ కార్యాలయంలో మాట్లాడారు. యాజమాన్యం అక్టోబర్ 3న దసరా సెలవును ప్రకటించాలన్నారు. చంద్రశేఖర్, ప్రవీణ్‌కుమార్, సదానందం ఉన్నారు.

ఉద్యోగులకు అవగాహన

కాసిపేట: ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మందమర్రి ఏరియా కాసిపేట 2గనిపై ఉద్యోగులకు శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సింగరేణి హెల్త్ ఆఫీసర్ లోక్‌నాథ్ రెడ్డి, కాసిపేట–2 గని మేనేజర్ లక్ష్మీనారాయణ, గని రక్షణాధికారి రవి శంకర్, ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచి కార్యదర్శి దాగం మల్లేశ్ పాల్గొన్నారు.

మట్టి తొలగింపు

కాసిపేట: మండల కేంద్రంలోని ముత్యంపల్లి మైదానం సమీపంలోని కాసిపేట గని సాండ్ స్టోయింగ్ (ఇసుక బంకర్) వద్ద నీటిని నివారించేందుకు సింగరేణి ఆధ్వర్యంలో గని అధికారులు శనివారం జేసీబీతో మట్టిని తొలగింపజేశారు. తాత్కాలికంగా పైపులు తొలగించడంతోపాటు కూరుకుపోయిన మట్టిని తొలగించారు. అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరారు.

పారదర్శకంగా క్వార్టర్ల కౌన్సెలింగ్

మందమర్రిరూరల్: మందమర్రి ఏరియాలోని సీఈఆర్ క్లబ్ ఆవరణలో ఉద్యోగులకు శనివారం క్వార్టర్ల కౌన్సెలింగ్ నిర్వహించారు. ఏరియాలో 124 క్వార్టర్లకు యాజమాన్యం నోటిఫికేషన్ వేయగా శ్రీరాంపూర్, బెల్లంపల్లి, మందమర్రి ఏరియాల నుంచి 234 మంది ఉద్యోగులు దరఖాస్తులు చేసుకున్నారు. సీనియారిటీ ప్రకారం 43 మంది ఉద్యోగులు పారదర్శకంగా క్వార్టర్లు కేటాయించినట్లు అధికారులు తెలిపారు. ఎస్వో టూ జీఎం విజయప్రసాద్, పర్సనల్ మేనేజర్ శ్యామ్‌సుందర్, సీనియర్ పీవో కార్తీక్, ఆఫీస్ సూపరింటెండెంట్ రాజలింగు ఉన్నారు.



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న అధికారులు

నేషనల్ హైవే 63 భూనిర్వాసితుల ఆందోళన

రామకృష్ణాపూర్: నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నుంచి క్యాతనపల్లి మున్సిపాలిటీలోని కుర్మపల్లి వరకు కొత్తగా నిర్మించనున్న ఎన్‌హెచ్ 63 ఫోర్‌లేన్ రోడ్ నిర్మాణానికి సంబంధించి భూములు కోల్పోతున్న తిమ్మాపూర్‌కు చెందిన భూ నిర్వాసితులు శనివారం కుర్మపల్లి స్టేజీ వద్ద ఆందోళన చేపట్టారు. ప్లకార్డులు పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టకుండా తమ అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా ధరను నిర్ణయించటం సరికాదన్నారు. తక్షణమే మార్కెట్ రేటు కట్టివ్వాలని లేకపోతే హైవే నిర్మాణానికి తమ భూములు ఇవ్వమని, పనులు సైతం అడ్డుకుంటామని హెచ్చరించారు. నిర్వాసితులు నరేందర్, వెంకటేష్, గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న నిర్వాసితులు